తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
15 అక్టోబర్ 2025



Follow :



# ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను వెంటనే మార్చాలి

- సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ

**తలకొండపల్లి అక్టోబర్ 14(జనంసాక్షి):** రీజనల్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్చి గత ప్రభుత్వం పారదర్శకంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ డిమాండ్ చేశారు.మంగళవారం తలకొండపల్లి మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన రీజనల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఇట్టి దీక్షకు బారాస నాయకులు మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ మద్దతు ప్రకటించారు.దీక్షకు హాజరైన నాయకులు మాట్లాడుతూ..వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని,కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముగాసే విధంగా అలైన్మెంట్ ప్రతిపాదించారని తెలిపారు.ఇందులో ఎమ్మెల్యే పాత్ర లేకుంటే తక్షణమే భూ బాధిత రైతులను కలిసి వారికి భూ భరోసా ఇచ్చి వారి పక్షాన నేనున్నానని అంటూ బహిరంగంగా ప్రెస్ మీట్ నిర్వహించాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని పేదల ప్రభుత్వమని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో ఆమనగల్ పార్టీ మండల కార్యదర్శి పిప్పల శివశంకర్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కానుగుల వెంకటయ్య, దుబ్బ చెన్నయ్య, జినుకుంట్ల దైవానందం,కొమ్ము చెన్నయ్య,తోగరి పోచయ్య,కొత్ర మల్లేష్,జంగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ గడిగ వెంకటస్వామి గౌడ్,మాజీ ఎంపిటిసి బండారు లక్ష్మయ్య,భూ పోరాట కమిటీ అధ్యక్షులు దుడ్డు పరమేష్,మరియు భూ నిర్వాసిత రైతులు మల్లేష్, యాదగిరి, నవీన్, మాధవరెడ్డి, యాదయ్య, రాజు, ధర్మారెడ్డి, సుధాకర్, మహేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# గుంతలమయంగా రోడ్లు

**మహేశ్వరం, అక్టోబర్ 14 (జనం సాక్షి):** మహేశ్వరం మండలంలోని మహేశ్వరం నుంచి సిరిగిరిపురం వెళ్లే ప్రధాన రహదారి,శ్రీశైలం జాతీయ రహదారి మొహబ్బత్ నగర్ గేటు నుంచి తుమ్మలూరు గ్రామం వెళ్ళే ప్రధాన రహదారి,కోళ్లపడకల్ నుంచి శంషాబాద్ వెళ్ళే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. కోళ్లపడకల్ శంషాబాద్ వెళ్లే ప్రధాన రహదారి గాంధీనగర్ తండా వద్ద రోడ్డు గుంతలమయంగా మారింది. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని ప్రయాణికులు పేర్కొంటున్నారు. రహదారి గుంతలమయంగా మారడంతో పలుమార్లు ప్రమాదాలు జరిగి పలువురికి గాయాలైయ్యాయి.గ్రామస్థులు, ప్రయాణికులు పలుమార్లు అధికారులకు విన్నపించిన తమ సమస్యను అధికారులు పరిష్కరించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రాజీవ్ గృహకల్ప కాలనీ బస్తి దవాఖానలో పోలియో చుక్కలు

**ఘట్కేసర్, అక్టోబర్, 14(జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలోని భస్తి దావాఖానలో ఆదివారం ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారి నారపల్లి, డా. శోభన, అంగన్ వాడీ టీచర్ చింతపల్లి ధనలక్ష్మి, ఏఎన్ఎం మంగమ్మ, ఆశా వార్కర్ రజిత, ఆయమ్మ సుమలత, ఆర్పీలు రేణుక పరిమళ తదితరులు పోలియో చుక్కలు వేశారు.



## హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- కర్కాస్ తండా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి
- ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



5

## ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని చూపండి

ఉన్నతి, శిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి, చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డిలు వినతి



5

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ



5

## డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

కార్పొరేటర్ కొలుకుల జగన్

5



## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

- రూ.20 లక్షలతో ఉప్పల్ భారత్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం



**ఉప్పల్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.అందులో భాగంగానే మంగళవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ఓల్డ్ భారత్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 20 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను అధికాతులతో కలిసి సత్యనారాయణ మరియు బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు.తొందరలోనే ఓల్డ్ భారత్ నగర్ లో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ మరియు సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో మేనేజర్ సత్యనారాయణ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,ముత్యంగారి రామ్,లక్ష్మణ్,ప్రశాంత్ రెడ్డి,గొరిగ చిరంజీవి,కరే రాజు,హరి బాబు,చిన్న,నవీన్ గొరిగ కళమ్మ,ఆలే మల్లేష్,ఆలే వెంకటేశ్, బట్కిరి శివ,కణమైన నరేష్,రంగుల శేఖర్ ముదిరాజ్, పాల్గొన్నారు.

## నరకయాతనగా మారిన రోడ్లపై ఎమ్మెల్యే దృష్టి సారించాలి

- బైపాస్ శ్రద్ధ... రాష్ట్ర రాజధాని వెళ్లే రోడ్డుపై పెట్టండి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్



**తాండూరు అక్టోబర్ 14(జనంసాక్షి):** తాండూర్ బైపాస్ రోడ్డు భూ నిర్వాసి తుల పరిహారం కోసం చూపిన శ్రద్ధ మాదిరిగానే తాండూర్ నుంచి హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు పై కూడా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శ్రద్ధ చూపాలని వికారాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బైపాస్ రోడ్డు భూ నిర్వాసితుల పరిహారం కోసం చేసిన కృషిని స్వాగతిస్తున్నట్లుగా తెలిపారు. కానీ ముఖ్యంగా తాండూర్ నుంచి హైదరా బాద్ వెళ్లే రాష్ట్ర రాజధాని రోడ్డు నరకంగా మారిందని అన్నారు. ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిం దిగా మారిందని అంబులెన్స్ లో సైతం వెలలేని పరిస్థితి ఏర్పడిందని దీనిపై ఎమ్మెల్యే శ్రద్ధ చూపాలని హెగ్డేవా చేశారు. ఇటీవలనే ఆటో బోల్తా అంబులెన్స్ టైర్లు ఊ డిపోయి ప్రమాదంలో దెబ్బతిన్న బాధితులు జిల్లా ఆసుపత్రిలో వైద్యం తీసు కుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. బైపాస్ పై ఉన్న శ్రద్ధ తాండూర్ నుంచి రాష్ట్ర రాజధానికి వెళ్లే రోడ్డుపై చూపాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఉప్పల్‌లో ఆర్టీసీ బస్సులో చోరీ

**ఉప్పల్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఆర్టీసీ బస్సుల్లో దొంగలు బీభత్సం సృష్టించారు. రాత్రి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద నైట్ హాల్ట్ చేసిన తొర్రూరు డిపోకు చెందిన సూపర్ లగ్జరీ, రాజధాని బస్సుల డ్రైవర్లు నిద్రిస్తున్న సమయంలో, దొంగలు వారి నగదు బ్యాగులు, సెల్ ఫోన్లను దొంగిలించారు. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీ సంఘటనతో ప్రయాణికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ఉప్పల్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఆత్మహత్య చేసుకున్న మల్కాజిగిరి పార్ల మెంటు బీజేవైఎం కన్వీనర్ రెవెల్లి రాజు కుటుంబాన్ని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ బూర నర్స య్యగౌడ్ పరామర్శించారు. రాజు భార్య మహిమ, ఇద్దరు కుమారులతో మాట్లాడారు. ఆత్మహత్యకు దారి తీసిన పరిస్థితులను మహిమ వారికి వివరించారు. మహిమకు ఉద్యోగం ఇప్పించేలా ప్రయత్నం చేయను న్నట్లు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. అనంతరం రాజు చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. భాజపా నాయకులు పాల్గొన్నారు.

# దడువాయిగా పనిచేయుటకు దరఖాస్తుల స్వీకరణ

- అక్టోబర్ 22 లోగా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి



**తాండూరు అక్టోబర్ 14(జనంసాక్షి):** తాండూర్ మార్కెట్ యార్డ్ నందు దడువాయిగా పనిచేయదలచిన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి ఒక ప్రకటన తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ తాండూర్ నందు రైతు యొక్క సరుకును తూకం వేయుటకు నూతనముగా (09)మందికి దడువాయి లైసెన్సులు జారీ చేయుటకు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అనుమతించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తాండూర్ నందు దడువాయిగా పనిచేయ దలచిన వారు అక్టోబర్ 22 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకోవలసిన అభ్యర్థుల విద్యార్హత కనీస పదవ తరగతి పూర్తి చేసి ఉండాలని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు (35) సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తు తో పాటు విద్యార్హత, మెడికల్ ఫిట్నెస్ మరియు వయసు నిర్ధారణ సర్టిఫికెట్లు జత చేయాలని ఆయన తెలిపారు.దరఖాస్తుల పరిశీలన , అభ్యర్థుల ఎంపిక పూర్తిగా కలెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని, ఎంపికైన అభ్యర్థికి కలెక్టర్ నిర్ణయించిన ప్రకారముగా వారు చేసిన పనికి అనుగుణంగా డబ్బులు చెల్లించడం జరుగుతుందని, రైతు ఉత్పత్తియం దు మినహాయించి చెల్లించబడు తుందని, వీరికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి గాని ఏ ఇతర కార్యాలయం నుండి గాని వేతనము చెల్లించ బడదని ఆయన తెలిపారు. ఇతర సమాచార నిమిత్తము వ్యవసాయ మార్కెట్ కమిటీ తాండూర్ లేదా జిల్లా మార్కెటింగ్ అధికారి, కార్యాలయంలో పనివేళల్లో ఫోన్ నెంబర్ 7330733618 ద్వారా సంప్రదించవచ్చు నని జిల్లా మార్కెటింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# నేటి సమాజంలో నైతిక విలువలు క్రమశిక్షణ విద్యార్థుల అల మార్చుకోవాలి

- డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ జి ఆర్ సూర్య రాజ్
- అరిస్టాటిల్ పీజీ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్




**మొయినాబాద్ అక్టోబర్ 14(జనంసాక్షి):** విద్యార్థులు క్రమశిక్షణ నైతిక విలువలను అలమర్చుకోవాలని డైనమిక్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ జి ఆర్ సూర్య రాజ్ పేర్కొన్నారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ వెనకాల గల అరిస్టాటిల్ పీజీ కళాశాలలో ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి ఆర్ సూర్య రాజ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరం అన్నారు ఎంబీఏ చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర దేశ విదేశాలలో మంచి భవిష్యత్తు ఉందని సూచించారు అన్ని రంగాలలో ఎంతో నిక్షిప్తమైందని దీనిని సక్రమంగా అలమరచుకొని ఉన్నతంగా ఫలితాలు సాధిస్తే మంచి ఉద్యోగాలు లభిస్తాయి అని తెలిపారు అకాడమిక్ విధానాలు డిజిటల్ లెర్నింగ్ ప్లాంటర్ పై అవగాహన నేర్చుకోవాలన్నారు ఉన్నత విద్యలో క్రమశిక్షణ నిబద్ధత కష్టపడి పని చేయడం విజయానికి కీలకమైన మూడు సూత్రాలని తెలిపారు ఎంబీఏ కోర్స్ సమయంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు విద్యార్థులు నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు నైతిక విలువలను అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఒక ప్రత్యేకమైన మార్గం మలుపు ఉండాలన్నారు అదే జీవితానికి వివిధ నిదర్శనమని సూచించారు అరిస్టాటిల్ పీజీ కళాశాలలో విద్యార్థుల కోసం ఎంబీఏ కోర్స్ లో అన్ని వసతులు యజమాన్యం ద్వారా కల్పించడం జరుగుతుందని తెలియజేశారు ఎలాంటి అవకాశాలు లేకుండా అన్ని విద్యార్థులకు చదువుతోపాటు ప్రాక్టికల్స్ ఉన్నాయని సూచించారు అన్ని రంగాలలో విద్యార్థులను రాణించడంలో పీజీ కళాశాల ఎంతో కృషి చేస్తుందని యజమాన్యం మంచి విద్యార్థులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పోయి ప్రొఫెసర్ ఆర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 24గంటల లోపే లక్ష్మీ నరసింహ కాలనీలో డ్రైనేజీ పనులు

- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డిని అభినందించిన కాలనీవాసులు

**ఉప్పల్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రజా ప్రతినిధులు ఉండేదే ప్రజల సమ స్యలను పరిష్కరించడం. కష్టాలు వచ్చినప్పుడు ఆదుకోవడం.ఈ రెండు పనులు చేస్తున్నారు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి .ప్రజలు కలిసినప్పుడు, వారి సమస్యలు చెప్పినప్పుడు. హామీలు ఇవ్వడం,ఆ తర్వాత కనిపించకుండా పోవడం మరికొందరు తత్వం.కానీ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇందుకు భిన్నంగా ఇచ్చిన మాట కోసం. 24 గంటలు తిరగకముందే అభివృద్ధి పనులు చేపిస్తూ.. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.విషయానికొస్తే.. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి నిన్న అనగా సోమవారం అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ఉప్పల్ హిల్స్ కు వెళ్లారు.అదే సమయంలో పక్క కాలనీ లక్ష్మీ నరసింహ కాలనీవాసులు డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. అంతే మీ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకునేందుకు మంగళవారమే ఉదయాన్నే డ్రైనేజీ పనులు కూడా ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. స్వయంగా కార్పొరేటర్ గారే పనులను సైతం ప్రారంభించడం గమనార్హం.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల వాయిదా కాంగ్రెస్‌కు ధైర్యం లేదని ఆరోపణ

### బిఆర్ఎస్ పార్టీ కోట్ పల్లి పట్టణ అధ్యక్షుడు కోమటి శ్రీనివాస్ గుప్తా



**మోమిన్ పేట అక్టోబర్ 14 (జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి కాంగ్రెస్ పార్టీ ధైర్యం సరిపోవడం లేదని గ్రామాల్లో బి ఆర్ఎస్ పార్టీ బలం చూసి ఎన్నికలు నిర్వహించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భయపడుతు న్నారని కోటపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోమటి శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు ఇటీవల విశాల తెలంగాణ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో బి ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉందని ఆయన అన్నారు రిజర్వేషన్ల సాకుతో ఎన్నికలు జరుపకుండా కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతున్నారని ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అన్ని గ్రామాల్లో బి ఆర్ఎస్ పార్టీ విజయ దంకా మోగించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి జడ్పిటిసి గ్రామ సర్పంచ్ పదవులు సునాయాసంగా బి ఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం అన్నారు తెలంగాణ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వా నికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన జోష్యం చెప్పారు.

# సనాతన ధర్మ సృష్టికోణం మానవుని యొక్క అసలైన మహత్తు

- సామాజికవేత్త ఫ్యామిలీ కౌన్సిలర్ ప్రొఫెసర డాక్టర్ అవనపు శ్రీనివాసరావు



**మొయినాబాద్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** మనిషి జీవితంలో మహత్తు అనేది పదానికి అనేక నిర్వచనాలు ఉన్న సనాతన ధర్మ దృష్టిలో అది శరీర బలం సౌందర్యం ధనం పదవి అధికారం వంటి భారీ అంశాలతో ఉండదు నిజమైన మహాత్మా అనేది మనసు యొక్క శుద్ధిలో మాటల యొక్క పవిత్రంలో కర్మల యొక్క నిష్కలంగా ఉంటుంది. అని సామాజికవేత్త ఫ్యామిలీ కౌన్సిలర్ భాస్కర ఫార్మసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రొఫెసర్ ఆవనపు శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని భాస్కర ఫార్మసీ కళాశాలలో ఆయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవుని యొక్క అసలైన మహత్తు సనాతన ధర్మ దృష్టికోనమని సూచించారు. సనాతన ధర్మం మనిషి జీవితం యొక్క మూల సారాన్ని మానవత్వంలోనే ఉందన్నారు. వేదాలు ఉపనిషత్తులు పురాణాలు అన్ని మనిషి యొక్క పరమ ఆత్మజ్ఞానం పొందడం దైవత్వాన్ని గ్రహించడం బోధిస్తుందన్నారు. ఈ మార్గంలో మనిషి పొందే చిన్నచిన్న సత్కర్మలే అతని నిజమైన మహత్తుకు పునాది అవుతుందన్నారు. మనిషి భార్య రూపం ఎంత అందంగా ఉన్న అతని నాలుక సత్యాన్ని మనిషి యొక్క నాలుక సత్యాన్ని పలకనిదే భయాన్ని వ్యక్తం చేయనిదే సమాజ హితానికి దోదపడేది ఆ రూపం కేవలం మట్టి బొమ్మతో సమానం అన్నారు ఆ రంగులం నాలుగే నిజమైన గొప్పతనం అన్న వాక్యం సనాతన ధర్మం అని చెప్పారు. నాలుకదార వచ్చే మాటల సత్యమైతే జీవితం పవిత్రమవుతుందన్నారు. అబద్ధమైతే జీవితం దుర్మార్గమవుతుందని సూచించారు. మనిషి యొక్క ఖ్యాతి అతను మాట్లాడే మాటలలోనే కాదు వాటి వెనుక ఉన్న ఆత్మీయతాల్లో శ్రద్ధలో శాస్త్రాలో ఉంటుందన్నారు. వేదాలు చెప్తాయన్నారు సత్యం పదది ధర్మం చర అంటే సత్యాన్ని మాత్రమే మాట్లాడి ధర్మాన్ని ఆచరించు ఈ రెండు సూత్రాలు మనిషి జీవితానికి ఆధారమని తెలిపారు. ధర్మం అనేది కేవలం కర్మకాండలు చేయడం కాదు అది సత్యం దయ శాంతి సహనం సమానత్వం పరమార్ధం వంటి గుణాలు సమహారం ఉపనిష్పత్తుల కూడా స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. సత్యమే జ్ఞానం సత్యమే బ్రహ్మం ఈ సత్యాన్ని ఆచరించే వ్యక్తి నిజమైన మహత్తుని పొందుతాడని పురాణాలలో అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. సమాజానికి ఉపయోగపడే పనులు చేయడం ఇవన్నీ మనిషిని మహత్తుని గడిపే మార్గాలు చరిత్రలు కూడా ఇలాంటి మహనీయులను మనం చూస్తుంటామని తెలిపారు. మాత్మ గాంధీ స్వామి వివేకానంద రామకృష్ణ పరమాంస త్యాగరాజస్వామి వీరి మహత్తు సంపదలో లేదా అధికారంలో లేదు వారి మాటలలోని ఆత్మస్ఫూర్తిలో వారి జీవితంలో ఉన్న ధర్మ నిష్టలో ఉందని తెలిపారు. ఇప్పటి యువతకు ఇది ఒక గొప్ప పాఠం మహత్తు ఫ్యాషన్ లు ధనము అధికారమే మహాత్ కాదని నిజమైన మహత్తు మనసులోని దయ మాటలలోని సత్యం కర్మలలోని సమాజ హితం అని అర్థం తెలుసుకోవాలన్నారు. పాఠశాలలు కళాశాలలు యువతలో ఈ విలువలను పెంపొందించే కేంద్రాలుగా ఏర్పాటు చేసుకున్నప్పుడే ఉపాధ్యాయులు కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానం మాత్రమే కాకుండా సనాతన ధర్మ విలువలను కూడా బోధించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటినుండే సత్యం దయ వినయం సేవా స్ఫూర్తి వంటి విలువలను నేర్పించవలసిన బాధ్యత ఉందన్నారు. ఇది మాత్రమే మన దేశ భవిష్యత్తును బలపరుస్తుందని సనాతన ధర్మం మనకు ఇచ్చిన గొప్ప బోధ ఏమిటంటే మనిషి జన్మ కేవలం భోగాల కోసం కాదని సేవ మార్గంలో సత్యాన్ని ఆచరించడానికి అని అందువల్ల మనం ఎక్కడ ఉన్నా ఏ స్థితిలో ఉన్న మన మాటలు మన కర్మలు మన ఆలోచనలు సత్యం దయ ధర్మం సేవాస్ఫూర్తితో నిండిన విగా ఉండాలన్నదే మన మనిషి యొక్క నిజమైన మహత్తు అదే సనాతన ధర్మం ఇచ్చిన శాశ్వత మార్గదర్శకమని డాక్టర్ పవనపు శ్రీనివాసరావు పేర్కొన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ ఆచరించినప్పుడే మానవునిలో మంచి ఆలోచన మార్గదర్శకం ఆర్థిక అభివృద్ధి చెందగలుగుతారన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ కుటుంబ సభ్యులతో ఆ కుటుంబం సనాతన మార్గంలో ఎంతో మంచి ఆలోచనతో ఉంటూ మెలుగుతారని పేర్కొన్నారు.

## పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలి

### యూనివర్సిటీ రిజిస్టర్ యం.రవీందర్




**మొయినాబాద్ అక్టోబర్ 14 (జనంసాక్షి):** పరిశోధనలు సమాజానికి ఉపయోగపడాలని యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య యం.రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ లో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో "డిజైన్ సింథిసిస్ క్యారక్టరైజషన్ అండ్ బయోలాజికల్ స్క్రీనింగ్ ఆఫ్ హెటిరోసైకిల్స్" అనే తన పరిశోధన సిద్ధాంతానికి మహేష్ ఎల్లంటి ఈ ఘనత సాధించారు. ఈ సందర్భంగా ఆచార్య యం. కుమారస్వామి జెల్ల పర్యవేక్షణలో జరిగింది.ఆయన ఈ ఘనత సాధించినందుకు యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు ఫౌండర్ డాక్టర్ సి. హెచ్.వి పురుషోత్తం రెడ్డి, మరియు డైరెక్టర్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సి. హెచ్. సాత్విక రెడ్డిలు ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేశారు. పీ. హెచ్. డి. (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) డిగ్రీని యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య యం.రవీందర్ చేతుల మీదగా అధికారికంగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆచార్య యం.రవీందర్ మాట్లాడుతూ.. రసాయన శాస్త్ర విభాగంలో పరిశోధన జాతీయ అభివృద్ధికి కీలకమైనదని మరియు గొప్ప గర్వకారణమని ఆయన తెలియజేశారు. విద్య పరిశోధనలను సమాజానికి సంబంధితంగా మరియు ప్రభావవంతంగా చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆచార్య క్రిస్టోఫర్, యస్.కవిత, బి.రాజేందర్ రెడ్డి, యస్.నరసింహ,ఈ.జగదీష్ కుమార్, గాదె రాంబాబు రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మృతురాలు శరణమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి

### బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు అక్టోబర్ 14(జనంసాక్షి):** మృతురాలు శరణమ్మ కుటుంబానికి బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంగళవారం తాండూర్ పట్టణం వాల్మీకి నగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నారం చెన్ బసప్ప మాతృమూర్తి అన్నారం శరణమ్మ అకాల మరణం చెందారు. విషయాన్ని తెలుసుకున్న బిజీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సంపత్ కుమార్ వారి కుటుంబానికి వెళ్లి శరణమ్మ పార్థివ దేహానికి నివాళిలు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

## ఘనంగా వట్టినాగుల పల్లి నుండి శబరిమలైకు పాదయాత్ర



**రాజేంద్రనగర్,అక్టోబర్ 14 (జనంసాక్షి):** గండిపేట్ మండలం నార్సింగి మున్సి పాలిటీ వట్టినాగులపల్లి గ్రామంలో మంగళవారం అయ్యప్ప స్వాముల శబరిమల పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. గ్రామ ప్రజలు, నాయకులు, భక్తులను పూల మాలలు వేసి, శాలువాలతో సన్మానించి వీడ్కోలు ఇచ్చారు. ఈ పాదయాత్రలో సాయిరాం, సోమయాల ఆర్యా, చిట్టబోయిన వినయ్ స్వాములు పాల్గొన్నారు.

## దీపావళి పటాకులు అమ్మటానికి పర్మిషన్ తప్పనిసరి


### జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య



**శామీర్ పేట్ (జనంసాక్షి):** దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలి కంగా పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, పర్మిషన్ కోసం దరఖాస్తులను స్వీకరించ డం జరుగు తుందని ఇన్స్పెక్టర్ గోపగాని గురువయ్య అన్నారు. బాణసంచా అమ్మకాలకు దుకాణ దారులు 16వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందస్తు అను మతు లు లేకుండా పటాకుల షాపులు ఏర్పాటు చేస్తే చట్టరీత్యా కఠిన చర్య లు ఉంటాయని పేర్కొన్నారు. నిబంధనలు పాటించని వారి దరఖా స్తులు తిరస్కరించబడుతాయని సీఐ గోపగాని గురువయ్య స్పష్టం చేశారు. వివరాలకు జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్‌లో సంప్రదిం చాలని అయన తెలిపారు తెలిపారు.

## బుక్క వేణుగోపాల్‌కు బీజేపీ యువసేన శుభాకాంక్షలు

**రాజేంద్రనగర్,అక్టోబర్14(జనంసాక్షి):** బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన నివాసంలో బీవీజీ యువసేన అధ్యక్షుడు శివ ముదిరాజ్, రాజు నాయక్, శ్రీనివాస్ నాయక్, కరుణాకర్ ఆయనను శాలువాతో సత్కరించి పూలగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



## కన్నుల పండువగా శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణం

### కళ్యాణంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, భక్తులు



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండువగా యాష్కి కుటుంబ సభ్యులు, గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిపారు. ఈ కళ్యాణోత్సవంలో భాగంగా ఉదయం అమ్మ వారికి ఘటం తీసుకు వెళ్లారు. అనంతరం భక్తుల కోలాహలం, వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణల మధ్య అమ్మ వారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అమ్మవారికి సూర్య బోనం సమర్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భం గా శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయానికి జిల్లా ఆర్టిఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు విచ్చేసి ఎల్లమ్మ అమ్మవారును అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలను చేశారు. పెద్ద ఎత్తున భక్తులకు అన్నదానం : శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా యాష్కి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి ఎల్లమ్మ ఆలయానికి వచ్చిన భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మహేశ్వరం మండలం బీజేపీ నూతన కమిటీ



**మహేశ్వరం,అక్టోబర్ 14 (జనంసాక్షి):** మహేశ్వరం మండలం బీజేపీ పార్టీ నూతన కమిటీని బీజేపీ మండల అధ్యక్షుడు యాదిష్ మంగళవారం ఓ ప్రకట నలో ప్రకటించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులుగా ఉపేందర్,వనంపల్లి శ్రావణ్,ఉపాధ్యక్షులుగా యాదగిరి,నేనావత్ రూప్ సింగ్,విద్యాసాగర్ రెడ్డి, మమత ముదిరాజ్ ,కార్యదర్శులుగా అనిత నాయక్,బొమ్మ దేవేందర్,కంది శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,నర్సింహ,కోశాధికారిగా కాసాని ఆనంద్ గౌడ్, సభ్యులుగా మల్లేష్,సురేందర్ చారి, కరుణాకర్,బాలరాజ్,రాజవర్ధన్ రెడ్డి, దానయ్య ను ప్రకటించారు.

## గుండెపోటు సమయంలో సకాలంలో స్పందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు

### అల్వాల్‌లో సిపిఆర్ అవగాహన కార్యక్రమం



**అల్వాల్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** గుండెపోటు లేదా ప్రమాదంలో గాయపడిన వ్యక్తి అకస్మాత్తుగా శ్వాస ఆగిపోయినప్పుడు వెంటనే సిపిఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్) చేయడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని వైద్యులు తెలిపారు. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నిర్వహించిన సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ ఈ అంశంపై వివరంగా మాట్లాడారు. గుండెపోటు వచ్చినప్పుడు చాలా మంది భయంతో లేదా తెలియక ఆలస్యం చేస్తారని పేర్కొన్నారు. అటువంటి అత్యవసర సమయంలో సిపిఆర్ చేయడం ద్వారా గుండె మళ్లీ పని చేయడంలో సహకారం అందుతుందని, రక్తం, ఆక్సిజన్ సరఫరా కొనసాగుతుందని చెప్పారు. ఛాతీపై నిరంతర ఒత్తిడి చేయడం, అవసరమైతే నోటి ద్వారా గాలి ఊదడం వంటి చర్యలు సిపిఆర్‌లో భాగమని వివరించారు. డాక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ౹ "ప్రమాదం జరిగిన వెంటనే 108 అంబులెన్స్ లేదా 100కు సమాచారం ఇవ్వాలి. ఆ వ్యక్తిని సమీపంలోని ఆసుపత్రి కి త్వరగా తరలిస్తే ప్రాణం నిలుపుకోవచ్చు. అయితే అప్పటి వరకు సిపిఆర్ వంటి ప్రాథమిక చికిత్స చేయడం అత్యంత కీలకం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సీఐ ప్రశాంత్, డీఐ తిమ్మప్ప, డాక్టర్లు అనఘ, శైలజ, సురేందర్ రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి ఎషియన్ త్రో బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు ధీరవత్ మహేష్ ఎంపిక



**శామీర్ పేట్ (జనంసాక్షి):** శ్రీలంకలోని రతన్ పూర్లో జరగబోయే 8 నుండి 12 డిసెంబర్లో మొదటి ఏసియన్ త్రో బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు లింగాపూర్ తండా గ్రామానికి చెందిన దివ్యంగుడు ధీరావత్ మహేష్ నాయక్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. పోటీలలో భారతదేశానికి కెప్టెన్ గా నన్ను నియమించిన డాక్టర్ ప్రేమ్ కుమార్, ఆల్బర్ట్ త్రో బాల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కి అలాగే నా కోచ్ అయినటువంటి సింగారపు బాబుకు నాకు వెన్ను దన్నుగా నిలిచినట్టు వంటి మా తల్లిదండ్రులు ధీరావత్ రామచందర్ అమ్మ బుజ్జిలకు , మా గ్రామ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## చర్లపల్లి డివిజన్‌నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, అక్టోబర్ (జనంసాక్షి):** చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి నగర్, ఛక్రిపురం, రామ కృష్ణ నగర్, డబుల్ బెడ్ రూం, లక్ష్మి నగర్, డీసీ కాలనీ, చర్చి కాలనీ, పెద్ద చర్లపల్లి, శ్రీ సాయి గణేష్ నగర్, ఈసీ నగర్, బి.యన్ రెడ్డి నగర్ లో అభివృద్ధి పనులను స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.



### డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మూలీ కృష్ణ

- కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ అవార్డుతో మరింత బాధ్యతగా విధులు

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** సత్యం, న్యాయం, ధర్మం కనిపించే ఈ మూడు సింహాలు చట్టానికి ప్రతీకలైతే కనిపించని ఆ నాలుగో సింహమే పోలీస్ అంటారు. పువ్వు పుట్టగానే పరిమళించిందన్న చందంగా అతి సామాన్య కుటుంబంలో పుట్టిన రంగారెడ్డి జిల్లా యాచారం మండలం కురుమిద్ద గ్రామానికి చెందిన మూలి కృష్ణ చిన్న వయసులోనే పోలీస్ హెూంగార్డు వృత్తిలో చేరి శాంతి భద్రతల పర్యవేక్షణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు సేవలు అందించారు. వృత్తిని ఆరాధ్య దైవంగా భావించిన మూలి కృష్ణ విధుల్లో ఉత్తమ సేవలను గుర్తించిన ప్రభుత్వం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ద్వారా ఉత్కృష్ట పథకం ఉత్తమ సేవా పురస్కారం అందజేసింది. ఈ పురస్కారం మెడల్ ను తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం మూలి కృష్ణకు అందజేసి అభినందించారు. ప్రజలకు సేవలందిస్తున్న యావత్ పోలీస్ లోకానికి హెూంగార్డు మూలి కృష్ణ స్వీకరించిన అవార్డు ఆదర్శం కాగలదని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో విధుల్లో చాకచక్యంగా వ్యవహరించినందున ఈ పురస్కారం లభించిందని తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ కురుమిద్ద గ్రామ ప్రజలతో పాటు, స్నేహితులు, బంధువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబంలో జన్మించి వృత్తిలో ప్రతిభ కనబరుస్తూ, సుదీర్ఘ కాలంగా హెూం గార్డుగా బాధ్యతాయుతంగా పనిచేస్తూ



అందరికీ కృష్ణ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసిస్తున్నారు. ప్రభుత్వం తన వృత్తి సేవలను గుర్తించి అందించిన పురస్కారంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మూలి కృష్ణ చెప్పారు. విధుల్లో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తామని అన్నారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం తాము ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉత్కృష్ట పథకం అందిస్తున్నందుకు పోలీస్ శాఖ ఉన్నత అధికారులకు మూలి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు.

# మైనారిటీ ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### పిఏసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి) :** మైనార్టీ ప్రజల సమగ్ర సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన ధ్యేయం అని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు మాదాపూర్ డివిజన్ పరిధి ఖానమేట్ లో 2 వేల గజాలలో కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబోయే శేరిలింగంపల్లి మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులకు మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో కలిసి అరికెపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీ సమాజం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని, అనేక సంక్షేమ పథకాల తో అలరిస్తున్నారని అన్నారు. ముస్లిం సమాజంకోసం అందరికి అందుబాటులో ఉండే విదంగా అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ను 2 వేల గజలలో నిర్మించడం జరుగుతుందని, దానికోసం శంకుస్థాపన చేసుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలందరికి ఉపయోగపడే విధంగా మైనారిటీ మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని, నాణ్యతా ప్రమాణాల తో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ తెలియచేసారు. మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ ను అన్ని హంగులతో అత్యంత అధునాతనంగా ప్రయివేట్ ఫంక్షన్ హాళ్లకు దీటుగా నిర్మిస్తున్నామని, నిరుపేద, మధ్యతరగతి ప్రజలు పెళ్లిళ్లు చేసుకోవడానికి ఇందులో పైన స్టేజి పక్కన రెండు గదులు, దీపాలు , విశాలమైన హాల్, అధునూతన టైల్స్, పార్కింగ్ వంటి సకల వసతులతో నిర్మిస్తున్నామని గాంధీ



వివరించారు. ఈ ఫంక్షన్ హాల్ మైనార్టీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, మైనారిటీల అభివృద్ధి సమస్యల పై చర్చిం చుకోవడానికి చిన్న చిన్న సమావేశాలు, బర్త్ డే పార్టీలు, వివాహాలు, పొదుపు సమాఖ్య మహిళా ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందిని గాంధీ పునరుద్ఘాటించారు. మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణముపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందని, తన దృష్టికి వచ్చిన ఏ చిన్నసమస్యనైనా పరిష్కరిస్తానని తెలియ చేసారు. అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామిని చ్చారు. మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణంలో తనవంతు కృషి , సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, అవసరమైతే మరిన్ని నిధులు కేటాయించి హాల్ అభివృద్ధికి సహకరిస్తానని అరికెపూడి భరోసా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మైనారిటీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలకు చదివించడం,రాయించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



**బొంరాస్ పేట,అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల పరిధిలోని సూర్యనాయక్ తండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎఫ్ఎల్ఎన్ జిల్లా అబ్జర్వర్ టీం జై, శామ్యేన్ స్థానిక ఎంఈఓ హరిలాల్ తో కలిసి సందర్శించారు. అనంతరం తరగతి గదిలో 4వ,5వ తరగతి విద్యార్థులకు తెలుగు పదాలు చదవడం, రాయించడం చేశారు. పిల్లలకు చదవడం,రాయడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో మధ్యాహ్న భోజనం మెనూ,విద్యాశాఖ అధికారుల పేరు,ఫోన్ నెంబర్ ప్రతి పాఠశాలలో గోడలపై రాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగేష్,ఉపాధ్యాయుడు నరేందర్, సిఆర్పి సోమ్లా నాయక్ తదితరులు ఉన్నారు.



**కాప్రా, అక్టోబర్ (జనంసాక్షి):** అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ కార్పొరేటర్ , బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ కొత్త రామారావు ను మంగళవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కొత్త రామారావు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, రహీం, రాజశేఖర్, పాషా భాయ్, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షుడు నాగు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ

**తలకొండపల్లి అక్టోబర్14(జనంసాక్షి):** శాంతి భద్రతల విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద కేసులపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా మంగళవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కేసులపై నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ..పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీట్స్,హిస్టరీ షీట్స్,సస్పెక్ట్ షీట్స్ లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు.కొత్తగా రౌడీషీట్స్‌లో ఎవరైనా ఉంటే ప్రపోజల్స్ పంపించాలన్నారు.కమ్యునిటీ పోలిసింగ్‌లో భాగంగా గ్రామాలలో సీసీ కెమెరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు.ప్రజా పిర్యాదులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని,నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్టేషన్ పరిధిలో సిబ్బంది,ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన అనర్హత వేటు తప్పదన్నారు.నమోదైన కేసుల



విషయంలో నిర్లక్ష్యం లేకుండా వీలైనంత త్వరగా కోర్టులో చార్జి సీటు దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు.సీసీఎన్‌టీఎస్ అప్లికేషన్‌లో ఎప్పటికప్పుడు డేటాను నమోదు చేయాలని,అందరు సిబ్బంది క్రమశిక్షణ,సమయ పాలన,నిబద్ధత కలిగి ఉండాలన్నారు. బాధితులపై మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.కార్యక్రమంలో ఆమనగల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ వి.జానకిరామ్ రెడ్డి,ఎస్సైలు ఎ.శ్రీకాంత్,కె.శేఖర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల నిర్మాణానికి స్థలాన్ని చూపండి

**తలకొండపల్లి అక్టోబర్14(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో ఇటీవల ప్రభుత్వం నూతన కళాశాలను మంజూరు చేసి,తరగతులను ప్రారంభించారు.ఈ అకాడమిక్ ఇయర్ లో ప్రస్తుతం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కళాశాల కొనసాగుతుంది. కళాశాలకు సొంతభవనం లేనందున మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేసినట్లయితే ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ ద్వారా కళాశాల నిర్మాణానికి పూనుకుంటామని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి,చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి,లు మంగళవారం స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి,ని వారి సగృహంలో,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,ని జిల్లా సమీకృత కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,లు నెలరోజుల లోపల మీకు స్థలాన్ని చూయించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశిస్తానని



హామీ ఇచ్చినట్లు తెలిపారు.సహృదయంతో కళాశాల నిర్మాణానికి ముందుకు వచ్చి,విద్య అభివృద్ధికి కృషి చేస్తున్న ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,ఎర్ర సుధాకర్ రెడ్డి,లను ఎమ్మెల్యే,కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఉన్నతి,శిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి,చైర్మన్ సుధాకర్ రెడ్డి,సెక్రెటరీ బండి రఘుపతి, చంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# లైంగిక వేధింపులు, దాడులపై సామ్ -అమెజాన్ అవగాహన సదస్సు

**రాజేంద్రనగర్, అక్టోబర్14(జనం సాక్షి):** మణికొండ మున్సిపాలిటీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు సామ్ సంస్థ అమెజాన్ సదస్సు ను శ్రీనివాస్, అమెజాన్ ప్రతినిధి యష్ నిర్వహించారు. ఈ సంస్థ 5,6వ తరగతి విద్యార్థులకు వివరిస్తూ విద్యార్థులపై లైంగిక దాడులు, సైబర్ మోసాలు పిల్లల రక్షణ చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ చట్టం ప్రకారం, 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలపై జరిగే ఏ విధమైన లైంగిక వేధింపులు, దాడులు లేదా దుర్వినియోగం నేరంగా పరిగణించబడుతుందని, దానికి గట్టి శిక్షలు విధించబడతాయని స్పష్టం చేశారు. అలాగే, సైబర్ భద్రత పై అవగాహన కల్పిస్తూ, ఆన్‌లైన్‌లో అన్యుల నుండి వచ్చే సందేశాలు, ఫేక్ అకౌంట్లు, మోస



పూరిత లింకులు వంటి వాటిని గుర్తించి ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. ఇటువంటి పరిస్థితులు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, టీచర్లు లేదా పోలీసులను వెంటనే సంప్రదించాలని సూచించారు. చివరగా విద్యార్థులకు రిఫ్రెష్మెంట్లు పంపిణీ చేసి, ప్రశ్నోత్తరాల ద్వారా మరిన్ని సందేహాలు నివృత్తి చేశారు.



# హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

- కర్కాస్ తండా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి కృషి
- ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**తలకొండపల్లి అక్టోబర్ 14(జనంసాక్షి):** ప్రజల అభివృద్ధి,సంక్షేమం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఐక్యత పౌండేషన్ చైర్మన్ టాస్క్ సి.ఓ.ఓ.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పరిధిలోని కర్కాస్ తండాలో మంగళవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నాయకులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా తండాలోని హనుమాన్ దేవాలయంలో తాండ గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఖానాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి తో కలిసి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని వాటిని మన భవిష్యత్తు తరాలకు అందించడం మన బాధ్యత అని పేర్కొన్నారు.గత మూడు సంవత్సరాల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 160 పైగా దేవాలయాల అభివృద్ధికి మా ఐక్యత ఫౌండేషన్ ద్వారా సహకారం అందించినట్లు తెలిపారు.తండావాసుల కోరిక మేరకు నిర్మాణంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు ఆలయానికి గ్రిల్స్ నిర్మాణంతో పాటు,పెయింటింగ్ పనుల పూర్తికి హామీ ఇచ్చారు.తనను తండాకు ఆహ్వానించి,ఇంత గొప్ప స్వాగతం పలికిన తండా ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరంతండావాసులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అడిగిన వెంటనే మా ఆహ్వానం మేరకు మా తండాకు విచ్చేసి,ఇంత పెద్ద మొత్తంలో మా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ని ఆలయ కమిటీ సభ్యులు,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచులు బొజ్జ వెంకట్రామిరెడ్డి,శంకర్ నాయక్,గంగ నరసింహ,మాజీ ఉప సర్పంచులు రవి,కరుణాకర్ రెడ్డి,స్థానిక నాయకులు గోపాల్ నాయక్,శ్రీను,శివాజీ,మల్లేష్,యువజన నాయకులు రాజేందర్,నర్య,సంతోష్,చిన్న కృష్ణ, బాలకోటి, దేవేందర్, అంజ్య, శంకర్, రాజు, మహిళలు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా

## కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 14 ( జనం సాక్షి)** జగద్గిరిగుట్ట డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధి, జగద్గిరినగర్, రాజీవ్ గృహకల్ప కాలనీలో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ల పనులు పూర్తి చేయాలని కోరుతూ కార్పొరేటర్ ను కలసి సమస్యలను విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన తక్షణమే పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జలమండలి డీ.జీ.ఎమ్ మాధవి సిబ్బందితో కలసి ఆయా ప్రాంతాలలో పర్యటించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు చేయడమే తన ధ్యేయమన్నారు. జగద్గిరి నగర్,గృహకల్ప కాలనీలో తక్షణమే భూగర్భ డ్రైనేజీ,మంచినీటి లైన్ల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొలుకుల జైహింద్, విట్టల్ ముదిరాజ్, గృహకల్ప కాలనీ అధ్యక్ష కార్యదర్శులు ధర్మపురి అంజయ్య, భూపతి రెడ్డి, పరశు రాములు, చిన్న చిన్నపరెడ్డి, కనకా చారి అధికారులు, రిజ్వాన్, మహేష్ పాల్గొన్నారు.

# పాపిరెడ్డి నగర్ వాసులకు రోడ్డు సౌకర్యం కల్పించాలి... అధ్యక్షులు కొండల్ రెడ్డి డిమాండ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధి పాపిరెడ్డి నగర్ లో పాపిరెడ్డినగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ వాసులు మంగళవారం రోడ్డెక్కారు. పాపిరెడ్డినగర్ కాలనీ లోని 1827వ నంబర్ ప్లాట్ ఎదుట ఈ నిరసన కార్యక్రమం ఉదయం 8 గంటలకు పాపిరెడ్డినగర్ కాలనీవాసులకు రోడ్డు వసతి కల్పించాలంటూ స్థానికులంతా నిరసన కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు కొండల్ రెడ్డి హాజరై కాలనీవాసులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పాపిరెడ్డినగర్ లో 50వేల నుండి60వేలవరకు ప్రజలు నివసిస్తున్న క్రమంలో ఎన్నో మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే పాపిరెడ్డినగర్ కాలనీ యజమానులకు మరియు స్థానికులకు రోడ్డువసతి లేని కారణంగా వాహనదారులకు, పాఠశాలలకు వెళ్ళేందుకు స్కూల్ బస్సులకు, ఎమర్జెన్సీ తరుణంలో కనీసం అంబులెన్సులు సైతం రావడానికి వివిధరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న క్రమంలో పలుమార్లు



జీహెచ్ఎమ్‌సి అధికారులతో పాపిరెడ్డి నగర్ లోని ప్లాట్ నెంబర్ 1827 యాజమాన్యం దౌర్జన్యంగా ప్రహరీగోడను నిర్మిచి రోడ్డు నిర్మాణానికి అంతరాయాన్ని కల్పిస్తున్న విషయాన్ని పలుమార్లు అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడం లేదని వారు అగ్రహం వ్యక్తంచేశారు. ఈ సమస్యపై 2020వ సంవత్సరం నుండి పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సైతం సమర్పించామని, అయినా ఫలితం శూన్యమని వారు దుయ్యబట్టారు. ప్రతిసారి జిహెచ్ఎంసి అధికారులు తూతూ మంత్రంగా పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారుకానీ ఇంతవరకు సమస్యను పరిష్కరించకపోవడంతో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ కు విన్నవించుకుంటున్నామని, ఇప్పటికైనా మా ఆవేదన అర్థం చేసుకొని కబ్జాకు గురైన1827వ నంబర్ ప్లాటు యజమానులు నిర్మించిన ప్రహరీగోడను తొలగించి రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని కొండల్ రెడ్డి డిమాండ్ చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కాలనీప్రజల ఆవేదనను అర్థం చేసుకొని సమస్యను పరిష్కరించి కాలనీవాసులను ఆదుకుంటారనే ఆశాభావాన్ని ఈ సందర్భంగా వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్పి రెడ్డి, బసవరాజు, కుమార్, శ్రీనివాస్, స్థానిక మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.